బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు

భిక్కనూరు/బాన్సువాడ, మే 10 : భిక్కనూరుకు చెందిన బీఎస్పీ మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే గంప గంపగోవర్ధన్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భిక్కనూరు మాజీ సర్పంచ్ తునికి వేణు, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాంచంద్రం, టౌన్ ప్రెసిడెంట్ అంబాల మల్లేశం, విండో వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజిరెడ్డి, నాయకులు ప్రభాకర్, కొండ బాబు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

బాన్సువాడ, మే 10 : మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దఫేదార్ రాజు సమక్షంలో హసన్‌పల్లి మాజీ సర్పంచ్ సంగమేశ్వర్‌గౌడ్, వార్డు సభ్యులతోపాటు వంద కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో శుక్రవారం చేరారు. వీరికి దఫేదార్ రాజు గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను కారు గుర్తుకు ఓటు వేయించి భారీ మెజార్టీ అందించేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, గంగారెడ్డి, అప్జల్, రాములు, నర్సింహులు, శ్రీనివాస్, నగేశ్, గంగారాం, రమేశ్, ప్రవీణ్, సతీశ్ తదితరులు ఉన్నారు.

హసన్‌పల్లి మాజీ సర్పంచ్ సంగమేశ్వర్‌గౌడ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ జడ్పీ చైర్మన్ దఫేదార్‌రాజు

శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బాన్సువాడ టౌన్, మే 10: యువకులు ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడాధికారి దామోదర్‌రెడ్డి అన్నారు. బాన్సువాడలోని ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా పరిధిలో బాన్సువాడలో కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా పరిధిలోని కబడ్డీ ఆటపై ఆసక్తి ఉన్న యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరం 45 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. కష్టాలు తెచ్చింది..

- మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి
- గ్రామాల్లో జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

బీర్కూర్ మండలం తిమ్మాపూర్‌లో మాట్లాడుతున్న మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ/కామారెడ్డి/మాచారెడ్డి/పెద్దకొడప్‌గల్/ఎల్లారెడ్డి రూరల్/ మద్నూర్/బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/బిచ్కుంద , మే 10 : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం జిల్లాలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంను చూపిస్తూ.. కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. కష్టాలను తెచ్చిందని అన్నారు. గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ రఘు, మండల యూత్ అధ్యక్షుడు శశికాంత్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఆరిఫ్, నాయకులు అప్పారావు, సాయిబాబా, సత్యనారాయణ, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా బాన్సువాడలోని పెద్ద మసీదు వద్ద డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మసీద్‌లో ప్రార్థనలు ముగించుకొని వచ్చిన ముస్లింలకు కారు గుర్తుకు ఓటు వేయాలని, అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, ఏఎంసీ మాజీ చైర్మన్ గురు వినయ్‌కుమార్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మైనార్టీ ఫంక్షన్ హాల్ అధ్యక్షుడు వాహబ్, సీనియర్ నాయకుడు ఎజాస్, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మోహన్‌నాయక్, నార్ల ఉయయ్ గుప్తా, ఆమేర్, రఫీ, హకీం, ఇలియాస్ తదితరులు ఉన్నారు. బిచ్కుందలోని కుమ్మరి చెరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాల్చర్ రాజు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాల్చర్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. కామారెడ్డిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గెరిగంటి లక్ష్మీనారాయణ గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని 46, 47వ వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ వాల్ పోస్టర్లు అతికించి ప్రచారాన్ని నిర్వహించారు. మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు హంజీనాయక్, తోకల కిషన్, అబ్దుల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని చిన్నదేవీసింగ్, టికారం, సర్ధార్ తండాల్లో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నానక్‌సింగ్, నాయకులు వెంకట్‌నాయక్, అస్రద్, గోపాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ ఎంపీగా గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వారికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

బాన్సువాడలో ప్రచారం చేస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



బిచ్కుందలో ప్రచారం చేస్తున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

మద్నూర్‌లో గాలి అనిల్‌కుమార్ తరపున బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దరాస్ సురేశ్, సొసైటీ మాజీ చైర్మన్ పాకల విజయ్‌కుమార్, నాయకులు కంచిన్ హన్మాండ్లు, తూం హన్మాండ్లు, సుల్తాన్, దేవీదాస్, గోపి, నాగేశ్, రవి, సాయి, సుధీర్, రాజు, లక్ష్మణ్, విజయ్, గోపాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్, కొత్తాబాది, తిర్మలాపూర్, సోమేశ్వర్, బోర్లం, దేశాయిపేట్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింహులు, మాజీ సర్పంచులు నారాయణరెడ్డి, శ్రావణ్‌కుమార్, రఘురామయ్య తదితరులు ఉన్నారు.

ఇబ్రహీంపేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మద్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం..

- కామారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రమోహన్
- పట్టణంలోని కొనుగోలు కేంద్రం పరిశీలన

గంజ్ మార్కెట్‌లో కొనుగోలును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి, మే 10 : తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం రైతులు ఆందోళన చేపట్టగా.. అధికారులు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని గంజి మార్కెట్ యార్డ్‌లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ పరిశీలించారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు స్పష్టం చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని, ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. జిల్లాలో మొత్తం 334 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. గతేడాది మే 10 నాటికి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 39,142 మంది రైతుల నుంచి 2.25 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని (రూ.496 కోట్లు) సేకరించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ.395 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపి తక్షణమే అన్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా ఇన్‌చార్జి పౌరసరఫరాల మేనేజర్ నిత్యానందం, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్య, అధికారులు ఉన్నారు.

ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలి

రాజంపేట్, మే 10: కొనుగోలు కేంద్రాల నుంచి రైస్‌మిల్లులకు తరలించిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్‌బాబు రైస్ మిల్లర్లను ఆదేశించారు. మండలంలోని పలు రైస్ మిల్లులతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాయబ్ తహసీల్దార్లతో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. రైస్‌మిల్లుల్లో లారీ వేచి ఉండడం గమనించిన ఆయన.. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మిల్ యజమానులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కోసం రైతులు వేచి చూస్తున్నారని అన్నారు. మరో రెండు రోజులు వర్షం కురిసే అవకాశం ఉన్నందున హమాలీలను ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉంచుకోవాలని మిల్లర్లకు సూచించారు. డంప్ చేసిన ధాన్యం తడవకుండా చూసుకోవాలన్నారు.

గాలివాన బీభత్సం

గాలివానకు నేలకొరిగిన చెట్టు

రామారెడ్డి, మే 10: రామారెడ్డి మండలంలో శుక్రవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. మండలంలోని అన్నారం, బట్టుతండా, స్కూల్ తండా, జగదాంబతండాల్లో బలమైన గాలులు వీయడంతోపాటు వర్షం కురిసింది. స్కూల్‌తండాలో ఇంటి పైకప్పులు ఎగిరిపోయాయి. విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. తూంపల్లి - కామారెడ్డి రోడ్డుపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. స్తంభాలు కూలిన సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎలాంటి నష్టం జరగలేదని గ్రామస్తులు తెలిపారు.

ఇంటర్ ఫస్టియర్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలి

మద్నూర్, మే 10: ఇటీవల పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని మద్నూర్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ హయగ్రీవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సులు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఎస్సెస్సీ కంప్యూటరైజ్డ్ మెమోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కాలేజీలో సంప్రదించాలని తెలిపారు.

మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

కామారెడ్డి, మే 10 : రెండేండ్ల క్రితం నమోదైన ఓ మహిళ అదృశ్యం కేసును పోలీసులు ఛేదించినట్లు ట్రైనీ ఐపీఎస్ కాజోల్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. భిక్కనూర్ మండలం జంగంపల్లి లక్ష్మీనగర్ తండాకు చెందిన సంధ్య, దోమకొండ మండలం చింతామన్‌పల్లి గ్రామానికి చెందిన మహేశ్ మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. కొన్నాళ్లకు ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తగా.. సంధ్య కనిపించకుండా పోయింది. దీంతో ఆమె భర్త 2022 సెప్టెంబర్ 16న భిక్కనూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అదే నెల 9న మహేశ్ ఫోన్ చేసి సంధ్యకు మాయమాటలు చెప్పి క్యాసంపల్లి శివారుకు రప్పించుకున్నాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు. మత్తులో ఉన్న సంధ్యను పెద్దబండతో కొట్టి హత్యచేసి, ఆమె వద్ద ఉన్న రూ.50వేల నగదు, పుస్తెల తాడు తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. బంగారు పుస్తెలతాడు,చెవి కమ్మలను ఇంట్లో దాచి విదేశాలకు వెళ్లి, ఆరు నెలల క్రితం తిరిగి వచ్చాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో మహేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా.. సంధ్యను హత్యచేసిన విషయం బయటపడింది. పక్కా ఆధారాలతో నిందితుడు మహేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ట్రైనీ ఐపీఎస్ తెలిపారు. సమావేశంలో కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్ రావు, ఎస్ఎస్‌నగర్ సీఐ సంతోష్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శిక్షణ ఐపీఎస్ కాజోల్ సింగ్

గాయపడ్డ దుప్పి.. ఫారెస్టు అధికారులకు అప్పగింత

నస్రుల్లాబాద్, మే 10 : మండలంలోని మైలారం గ్రామ శివారులోకి అటవీ ప్రాంతం నుంచి వచ్చిన దుప్పి మైలారం-బీర్కూర్ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో గాయపడింది. నస్రుల్లాబాద్ పోలీస్ కానిస్టేబుళ్లు సాగర్ గౌడ్, లక్ష్మణ్ దుప్పికి చికిత్స చేయించి శుక్రవారం ఫారెస్టు అధికారులకు అప్పగించారు.

దుప్పికి చికిత్స చేస్తున్న సిబ్బంది

ఘనంగా బసవేశ్వర జయంతి

పెద్దకొడప్‌గల్/ఎల్లారెడ్డి రూరల్/ డోంగ్లీ/నస్రుల్లాబాద్, మే 10: పెద్దకొడప్‌గల్, కాటేపల్లి గ్రామాల్లో మహాత్మా బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరశైవ లింగాయత్ జిల్లా కార్యదర్శి మల్లప్ప పటేల్ జెండాను ఆవిష్కరించారు. సమసమాజ స్థాపనకు బసవేశ్వరుడు చేసిన పోరాటాలను గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, మోహన్, కల్లూరి పండరి, సంజీవ్, లింగాయత్ నాయకులు బస్వరాజ్ దేశాయ్, మాధవ్ రావు, సంతోష్ దేశాయ్, బసప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిలోని నీలకంఠేశ్వర ఆలయంలో వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యుల ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి, నీలకంఠేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. వీరశైవ లింగాయత్ సమాజ్ మండల అధ్యక్షుడు ముత్తి వీరప్ప మాట్లాడుతూ.. కులరహిత సమాజ స్థాపనకు కృషిచేసిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడు అన్నారు. వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు మహేశ్, అశోక్, నాయికోటి శేఖరప్ప, జంగం నీలకంఠం, జంగం పెద్ద సంగప్ప, వీరసంగప్ప, ఈశ్వరప్ప, ముత్తి ప్రవీణ్‌కుమార్, నాయికోటి మల్లికార్జున్ అప్ప, మడుపతి శివకుమార్ అప్ప, శివ, నాయికోటి రవి తదితరులు పాల్గొన్నారు. బసవేశ్వర జయంతి సందర్భంగా డోంగ్లీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాణిక్‌రావు పుండే, రాజు పుండే, వీరేశ్ ఎర్గే, గణేశ్ మెంగే తదితరులు పాల్గొన్నారు. బీర్కూర్‌లో వీర శైవ లింగాయత్‌లు బసవేశ్వర జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గాంధీ చౌక్ నుంచి తోట్ల హనుమాన్ మందిర్ వరకు మంగళహారతులతో ఊరేగింపుగా వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీర్కూర్‌లో బసవేశ్వర జయంతిని నిర్వహిస్తున్న లింగాయత్‌లు

కాంగ్రెస్ గెలిస్తే ముస్లింల రాజ్యమే..

బాన్సువాడ/ఎల్లారెడ్డి, మే 10 : కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ముస్లింలే రాజ్యమేలుతారని, హిందువులను బతకనివ్వరని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. బాన్సువాడ, ఎల్లారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన రోడ్ షో, కార్నర్ మీటింగ్ ఆయన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌తో కలిసి పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షురాలు అరుణతార, మాజీ ఎమ్మెల్యే నేరేళ్ల ఆంజనేయులు, శ్రీనివాస్ గార్డె, గంగాధర్ ఠాక్రే, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, గంగారెడ్డి, శంకర్‌గౌడ్, రీతూసింగ్, అరవింద్, శంకర్, బాణాల లక్ష్మారెడ్డి, తానాజీరావు, నక్క గంగాధర్, బత్తిని దేవేందర్, మర్రి బాలకిషన్, పెద్దెల్ల నర్సింహులు, వంగపల్లి కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

'సమస్యలను పరిష్కరిస్తా'

మద్నూర్, మే 10: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శుక్రవారం మద్నూర్‌లో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయనవెంట నాయకులు సాయిపటేల్, బండి గోపి, లక్ష్మణ్, రవి, హన్మాండ్లు, రాజు, సాయిలు, బాలు, కుషాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

బిచ్కుంద, మే 10: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు పాఠకులు లైబ్రరీ సిబ్బందికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. లైబ్రరీకి సొంత భవనం ఉన్నా.. కుర్చీలు లేవని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. అకడమిక్, గ్రూప్స్‌కు సంబంధించిన పుస్తకాలు లేకపోవడంతో ప్రిపరేషన్‌కు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

డీఎంహెచ్‌వో తీరుపై నిరసన

రామారెడ్డి, మే 10: డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మణ్‌సింగ్ తీరును నిరసిస్తూ రామారెడ్డి ప్రాథమిక దవాఖాన మహిళా వైద్యులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తంచేశారు. డీఎంహెచ్‌వో కొన్ని నెలలుగా వ్యక్తిగత వివరాలు కోరుతున్నారని, ఫోన్లు చేస్తున్నారని ఆరోపించారు. అనుచిత పదాలను వాడుతున్నారని, అవసరంగా తాకుతున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి డీఎంహెచ్‌వోపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కామారెడ్డి శాఖ : 5-3-53, NH-7 రోడ్, కామారెడ్డి, ఫోన్ నం. 08468-220758
అనుబంధం-IV-A [రూల్స్ 8 (6) నిబంధన చూడండి]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన
MODT నం. 6297/2014, తేది: 13.11.2014 ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కామారెడ్డి శాఖ(05073)కు తాకట్టు రుణభారం కల్పించిన/తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, బకాయి మొత్తం రూ. 3,75,22,236/-తో తేది: 14.07.2023న NPA అయినట్టి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్, తేది: 17.01.2024న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి 17.07.2023 నాటికి రూ. 3,75,22,236/- (మూడు కోట్ల డెబ్బై ఐదు లక్షల ఇరవై రెండు వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మొదలగువాటిని రుణగ్రహీత: M/s శ్రీ శ్రీనివాస బిన్నీ రైస్‌మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజింగ్ పార్టనర్ 1) శ్రీ కాటిపల్లి పవనకుమార్ తండ్రి దత్తయ్య, మేనేజింగ్ పార్టనర్ (2) శ్రీ కాటిపల్లి దత్తయ్య తండ్రి వనరయ్య నుండి రాబట్టుకొనుట కొరకు తేది: 29.05.2024 (ఉ. 10.30 గం. నుండి మ. 1.00 గం.) (అమ్మకం తేది తెలపండి) నాడు "ఎక్కడ ఎలా ఉన్నది అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికపై విక్రయించబడు తుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు), హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
విక్రయించే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:
1. భూమి మార్కెడ్ ప్రాసీడింగ్ నెం. A4/2646/2014, తేది: 17-07-2014 ప్రకారం సర్వే నెం. 953/R1లో 3811.50చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్‌పై నిర్మించిన, కామారెడ్డి (డి)-503124, లింగంపేట్(ఎం), మెయిన్ రోడ్, GP నెం. 8-40/1 కలిగిన శ్రీ శ్రీనివాస బిన్నీ రైస్ మిల్ భూమి , భవనం, ప్లాంట్ అండ్ మెషినరీ యావత్తూ మరియు సరిహద్దులు: ఉత్తరం: పెట్రోల్ పంపు, దక్షిణం: రోడ్, తూర్పు: సత్తార్ వ్యవసాయ భూమి, పడమర: రోడ్.
రిజర్వు ధర : రూ. 2,60,00,000/- బయానా : రూ. 26,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-
2. 800.0 చ.గజాల మొత్తం ఫ్లాట్ ఏరియాలో 22.95 చ.గజాల అవిభాజ్య వాటాతో కామన్ ఏరియాలతోసహా 1043.0 చ.అడుగుల ప్లింత్ ఏరియా విస్తీర్ణం, నార్త్ బ్లాక్‌లో, కామారెడ్డి - 503111, సిరిసిల్ల రోడ్, బి బ్లాక్, ఫ్లాట్ నం. 401, "లక్ష్మీ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్"లో ఇం.నెం. 1-2-41, 1-2-42, 1-2-77, 1-2-78, 1-2-79లో 3వ అంతస్తులో పూర్తిగా పూర్తిచేయబడిన RCC రూఫ్ ఫ్లాట్ నెం. 401 యావత్తూ మరియు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: 4.0 అడుగుల కారిడార్ తరువాత ఫ్లాట్ నెం. 402, తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ తరువాత ఫ్లాట్ నెం. 407.
రిజర్వు ధర : రూ. 29,00,000/- బయానా : రూ. 2,90,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
వేలం తేది: 29.05.2024, వ